ChimataMusic.com

# ఇదే నా మొదటి ప్రేమలేఖ..

**చిత్రం: స్వప్న (1980)**

**పాడినవారు: S P బాలు**

**గీతరచయిత: దాసరి నారాయణరావు**

**సంగీతం: సత్యం**

---

**పల్లవి:**

ఇదే నా మొదటి ప్రేమలేఖ..

రాసాను నీకు చెప్పలేక..

ఎదుటపడి మనసు తెలుపలేక..

తెలుపుటకు భాష చేతకాక..

తెలుపుటకు భాష చేతకాక..

ఇదే నా మొదటి ప్రేమలేఖ..

రాసాను నీకు చెప్పలేక..

ఎదుటపడి మనసు తెలుపలేక..

తెలుపుటకు భాష చేతకాక..

తెలుపుటకు భాష చేతకాక..

**చరణం 1:**

మెరుపని పిలవాలంటే.. ఆ వెలుగు ఒక్క క్షణం..

పూవనీ పిలవాలంటే.. ఆ సొగసు ఒక్క దినం..

ఏ రీతిగా నిన్ను.. పిలవాలో తెలియదు నాకు..

ఏ రీతిగా నిన్ను.. పిలవాలో తెలియదు నాకు!!

తెలిసింది ఒక్కటే.. నువ్వు నా ప్రాణమని!!

ప్రేమ.. ప్రేమా.. ప్రేమా..

ఇదే నా మొదటి ప్రేమలేఖ..

రాసాను నీకు చెప్పలేక..

ఎదుటపడి మనసు తెలుపలేక..

తెలుపుటకు భాష చేతకాక..

తెలుపుటకు భాష చేతకాక..

## <u>చరణం 2:</u>

తారవని అందామంటే.. నింగిలో మెరిసేవు..

ముత్యమని అందామంటే.. నీటిలో వెలిసేవు..

ఎదలోన కదిలేనిన్ను.. దేనితో సరిపోల్చాలో??

ఎదలోన కదిలేనిన్ను.. దేనితో సరిపోల్చాలో??

తెలిసింది ఒక్కటే.. నువ్వు నా ప్రాణమని!!

ప్రేమ.. ప్రేమా.. ప్రేమా..

ఇదే నా మొదటి ప్రేమలేఖ..

రాసాను నీకు చెప్పలేక..

ఎదుటపడి మనసు తెలుపలేక..

తెలుపుటకు భాష చేతకాక..

తెలుపుటకు భాష చేతకాక..